స్వేచ్ఛ దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 24 | జూలై | 2024 | పేజీలు : 10



# రామప్ప ఆలయాన్ని భూమి ఉన్నంత వరకు కాపాడుకోవాలి

- ఆలయ పరిరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరం
- లీకేజీలకు మరమ్మత్తులు చేపడతాం
- సింగరేణి ఓపెన్ కాస్ట్ వల్ల రామప్ప ఆలయానికి ప్రమాదం
- కాకతీయ హెరిటేజ్ సభ్యులు నీట్ ప్రొఫెసర్ పాండురంగారావు



2 లో



# మోదీ 3.0 సర్కార్ తొలి బడ్జెట్

- నిరుద్యోగులు, రైతులు, గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట
- గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కొనసాగింపు
- ఉపాధి, నైపుణ్య శిక్షణ కోసం పథకాలు
- ప్రధాన మంత్రి అన్న యోజన స్కీమ్ పొడిగింపు
- ముద్ర లోన్ పరిమితి 20 లక్షలకు పెంపు
- మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్ పై స్టాంప్ డ్యూటీ తగ్గింపు
- యువత కోసం ఐదు పథకాలతో పీఎం ప్యాకేజ్
- ఇళ్లకు సోలార్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 23....


కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. మోదీ 3.0లో ఇది తొలి బడ్జెట్ కాగా ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ కు ఇది ఏడో బడ్జెట్. బడ్జెట్‌లో ప్రధానంగా తొమ్మిది అంశాలకు కీలక ప్రాధాన్యం కల్పించారు. కొత్త పన్ను విధానాన్ని తీసుకొచ్చిన కేంద్రం దీని ద్వారా మిగతా 2లో..



# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శ్రీదేవి నియామకం

వైస్ చైర్మన్‌గా రఫీ
16 మంది డైరెక్టర్లతో పాలకవర్గం 2లో..





# బొగత జలపాతంలో పడి యువకుడు మృతి

2లో..

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య



8 లో



2 లో

బాధితులకు న్యాయం జరుగుతుందనే

# నమ్మకం కలిగించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

# మోదీ 3.0 సర్కార్ తొలి బడ్జెట్

మొదటి పేజీ తరువాయి..

పన్ను చెల్లింపు దారులకు బెనిఫిట్ ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులకు గ్రామీణాభివృద్ధి, మౌళిక సదుపాయాలకు బడ్జెట్‌లో పెద్ద పీట వేశారు. బంగారం దిగుమతిపై కస్టమ్స్ డ్యూటీ తగ్గించగా బంగారం కొనుగోలు చేసే వారికి కాస్త ఊరట కలిగించే అంశం. స్టాంప్ డ్యూటీని పెంచుకునేందుకు కేంద్రం అనుమతిని ఇవ్వడంతో రియల్ రంగంపై ఎఫెక్ట్ చూపనుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభి వృద్ధి, సామాజిక న్యాయం పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌళిక రంగం, పరిశోధన ఆవిష్కరణలు తయారీ సేవలు, సంస్కరణలు వంటి అంశాలను పొందుపరిచారు. 2024 –25 వార్షిక సంవత్సరానికి గాను కేంద్రం నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాలను కల్పించనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ప్రధాన మంత్రి ప్యాకేజీ లో భాగంగా మూడు ఉద్యోగ అను సంధాన ప్రోత్సాహకాలను ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించింది. కొత్త ఉద్యోగాల కల్పనలో భాగంగా తొలి నెల జీతం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపింది. తొలి సంఘటిత రంగంలోకి ప్రవే శించిన ఉద్యోగులకు ఒక నెల వేతనం మూడు వాయిదాల్లో చెల్లించనున్నట్లు స్పష్టం చేసింది. రైతులకు పంట లకు మద్దతు ధరలు కల్పించే ప్రధాన మంత్రి అన్న మోజన పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగి స్తున్నట్లు తెలిపా రు. నూనె గింజలు, పప్పు ధాన్యాల ఉత్పత్తి పెంపునకు కృషి, కూరగాయల ఉత్పత్తి కోసనం క్లస్టర్లు అభివృద్ధి తో వ్యవసాయ రంగానికి అధికక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. స్వయం ఉపాధి పొందుతున్న చేతి వృత్తి మహిళలకు ఇచ్చే రుణాలను ఈ ఆర్థిక సంవత్సరం నుంచి పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. దీంతో డ్వాక్రా మహిళలు ఎక్కువ మొత్తం లో లోన్లు తీసుకునే అవకాశం ఉంది. అదేవిధంగా ముద్ర లోన్ పరిమితి ని 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచామని వాణిజ్య బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు రుణాల ను అందిస్తాయని తెలిపారు. ఇళ్లు లేని వారికి కేంద్రం ఇళ్లు నిర్మించనున్నట్లు ప్రకటించింది. పట్టణాల్లో కోటి ఇళ్ల నిర్మాణాలు చేపడతామని స్పష్టం చేసింది. ఇందుకు గాను బడ్జెట్‌లో అర్బన్ హౌసింగ్ కోసం నిధులు కేటాయించింది. ఇక కొత్త పన్ను విధానంలో కేంద్రం మార్పులు చేసింది.సున్నా నుంచి రూ. 3లక్షల వరకు జీరో ట్యాక్స్ విధానాన్ని తీసుకొచ్చింది. 3 లక్షల నుంచి 7 లక్షల వరకు 5 శాతం పన్ను విధించింది. 7 లక్షల నుండి 10 లక్షల వరకు 10 శాతం, 10 లక్షల నుండి 12 లక్షల వరకు 15 శాతం ట్యాక్స్ విధించింది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శ్రీదేవి నియామకం

చిట్యాల, జులై 23 మేజర్ న్యూ స్: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మండల కేంద్రం శివారు కోసూరుపల్లి గ్రామానికి చెందిన శ్రీదేవి కాంగ్రెస్ పార్టీ లో కీలకంగా పని చేస్తున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే సూచన మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా గుమ్మడి శ్రీదేవితో పాటు మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎండి రఫీ వైస్ చైర్మన్ తో పాటు 16 మంది డైరెక్టర్లతో పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, మండలాలకు చెందిన ఎం సమ్మయ్య , కే సంపత్, నల్లబెల్లి విజేందర్, మట్టికే రవీందర్, భూక్య రాజు నాయక్, మెరుగు లక్ష్మి, చెన్న చందర్, లింగంపల్లి కిరణ్ రావు, కె సతీష్ రెడ్డి, ఓనపాకల లింగయ్య, వెంగళ వినయ్ కుమార్, ఆకుల బాల చంద్ర, మొగులపల్లి పిఏసిఎస్ చైర్మన్, భూపాల్ పల్లి మార్కెటింగ్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్, అగ్రికల్చరల్ భూపాలపల్లి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కమిటీ సభ్యులుగా నియమించారు. తనపై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకానికి కృషి చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు కు గుమ్మడి శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు.

## బొగత జలపాతంలో పడి యువకుడు మృతి



వాజేడు జూలై 23మేజర్ న్యూస్ సూర్య ;ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొగత జలపాతం లో మంగళవారం నాడు నీటి ప్రవాహంలో పడి యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది స్థానికుల కథనం ప్రకారం బోనగాల జస్వంత్ 19 వరంగల్ కాశిబుగ్గల్ చెందిన యువకుడు తన స్నేహితులతో బొగత జలపాతాన్ని వీక్షించడానికి వచ్చి స్నానం చేస్తున్న క్రమంలో నీటి ప్రవాహానికి లోన నీట ముని మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కార్మికుల సంక్షేమమే బిఎంఎస్ ధ్యేయం

**భవన కన్‌స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర సంఘటన కార్యదర్శి అడగాని జనార్ధన్**



పరకాల, జూలై 23, మేజర్ న్యూస్: కార్మికుల సంక్షేమమే బిఎంఎస్ ధ్యేయమని కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర సంఘటన కార్యదర్శి అడగాని జనార్ధన్ అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలో బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరకాల బస్టాండ్ కూడలిలో దర్జీ సంఘం అధ్యక్షులు బొమ్మకంటి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అడగాని జనార్ధన్ రావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా అడగాని జనార్ధన్ రావు మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ 1955లో ప్రారంభమై నేటి కి 69 సంవత్సరాలు పూర్తి చేసుకొని 70 సంవత్సరాలోకి అడుగుపెట్టిన సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమాలు డివిజన్ వ్యాప్తంగా నిర్వహించినట్లు తెలిపారు. దర్జీ కార్మికుల కు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేరాలు, మేఘరాజు, ఓం ప్రకాశ్, మామిడిశెట్టి సాంబయ్య, సుధాకర్, శ్యాం, రవి, శంకర్, లక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప ఆలయాన్ని భూమి ఉన్నంత వరకు కాపాడుకోవాలి



వెంకటాపూర్, (రామప్ప) జులై 23 (మేజర్ న్యూస్ సూర్య) : అత్యంత అద్భుతమైన కట్టడం రామప్ప ఆలయమని, భూమి ఉన్నంతవరకు రామప్ప ఆలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హెరిటేజ్ సంస్థ సభ్యులు, నెట్ ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు. వర్షాలు నేపథ్యంలో ఆలయ మండపం కురుస్తుండడంతో పలు వార్తాపత్రికలో కథనాలు వచ్చిన నేపథ్యంలో మంగళవారం పాండురంగరావుతో పాటు పురావస్తు శాఖ డీఈ చంద్రకాంత్, ఏఈ కృష్ణ చైతన్య లు రామప్ప ఆలయాన్ని పరిశీలించారు. గతంలో జరిగిన కుంగుబాటు వల్ల ఆలయ ప్రాంగణంలో మండపాల మధ్య ఏర్పడ్డ సందుల వల్ల వర్షపు నీరు లీక్ అవుతుందని, గతంలోనే లీకేజీలు అడ్డుకునేందుకు టెండర్లు పిలిచిన ఎవరు రాలేదని మరోసారి టెండర్ల ఆహ్వానానికి అన్ని చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా వారు తెలిపారు. వరల్ హెరిటేజ్ 40 వ సమావేశాలు ఢిల్లీలో జరుగుతున్నందున ఈ సమయంలో అత్యంత ప్రాచుర్యం పొందిన యునెస్కో గుర్తింపు దక్కిన రామప్ప ఆలయం పై తప్పుడు సమాచారం వెళితే ఇబ్బందులు పడతామని ఆయన సూచించారు. ఇప్పటికే సింగరేణి ఓపెన్ కాస్ట్ కు అనుమతి నిరాకరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని సింగరేణి ఓపెన్ కాస్ట్ వల్ల 300 మీటర్ల లోతులో బొగ్గు తీసేందుకు బ్లాస్టింగ్ జరిగితే రామప్ప ఆలయంతో పాటు రామప్ప సరస్సు కు సైతం ప్రమాదం పొంచి ఉందన్నారు. రామప్ప ఆలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, పురావస్తు కోఆర్డినేటర్ కుమారస్వామి, అర్చకులు ఉమాశంకర్, టూరిజం అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 23, మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం మట్టెవాడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి. డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, అరెస్ట్ చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్థుల సమాచారాన్ని సంబంధిత రాష్ట్రాలకు అందజేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని , కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్. ఐ లు విఠల్, లచ్చయ్య, తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



గీసుగొండ జులై 23 మేజర్ న్యూస్ సూర్య: కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న జిడబ్ల్యుఎంసీ పరిధిలోని 15వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి ని గొర్రేకుంట గ్రామంలోని వారి నివాసానికి వెల్లి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ మనోహర్, బిఆర్ ఎస్ నాయకులు గోలి రాజయ్య,ల్యదల్ల బాలు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థికి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, జులై 23 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపురం మండలం వాడగూడెం గ్రామానికి చెందిన జాడి సురేందర్ జులై07,2024 రోజున విడుదలైన గ్రూప్-1 ప్రిలిమ్స్ క్వాలిఫై అయ్యాడు(హాల్ టికెట్ నెంబర్ 241527001).ఉన్నత చదువుల కోచింగ్ కోసం 30వేల రూపాయలు ఫీజు కట్టవలసి ఉండగా ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న సురేందర్ ముప్పనపల్లి సహాయానిధి టీం సహాయం కోరగా సహాయనిధి దాతల సహాయంతో మంగళవారం రోజున కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ చేతుల మీదుగా నగదును సురేందర్ కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయనిధి సభ్యులు అబ్బు సతీష్, వంగరి రాజశేఖర్, చీదరి సుమన్, పూజారి కిషోర్, యం. డి. శాయాక్, కావిరి సంతోష్, పంతంగి నాగరాజు, విజయ్, కిరణ్, రాజు, వెలగందుల నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



మరిపెడ, జూలై 23,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో 26,27,28 తేదీలలో జరగబోయే ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మరిపెడ మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణ యందు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షులు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఎక్స్పోలో మారుతున్న టెక్నాలజీ పై అన్ని కంపెనీల డెమో కెమెరాలు లభిస్తాయని నిపుణుల అధ్యర్యం లో సెమినార్లు జరుగుతాయి అని ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్, ప్రధానకార్యదర్శిబాదావత్ భద్రు,కోశాధికారి జాటోతు నరేష్ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ షేక్ రహీం,గంధం నర్సయ్య, పగిండ్ల శ్రీను,లింగన్న,అర్జున్, దశరథ,శ్రీకాంత్,రేఖ రమేష్, వెంకన్న ,రవి, గణేష్, నరేందర్, మధు, సురేష్, మురళి, సుమన్, అరవింద్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**- సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**

**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

మరిపెడ,జూలై 23,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్రంలో రైతాంగ కార్మిక ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా నిధులను కౌలుదారులకు రైతులకు వృద్యాప వితంతు, వికలాంగుల కొత్త పింఛన్లను తక్షణమే మంజూరు చేయాలని మరిపెడ ఎమ్మార్వో కి వినపత్రాన్ని అందించడం జరిగింది అలాగే మరిపెడ మండలలోని వివిధ సమస్యలపై కూడా తక్షణమే పరిష్కరించాలని మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని మరిపెడ మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ పునరుద్ధరించాలని బురదమయంగా ఉన్న కాలనీ రోడ్లను సిసి రోడ్ల గా మార్చాలని అంటువ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాలలో ప్రభుత్వ వైద్యులు వైద్య సేవలు అందించాలని ఎరువుల కొరత లేకుండా చూడాలని మొదలగు తదితరుల డిమాండ్లతో వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ



కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్, యాకన్న,అంజి, దయాకర్,నారాయణ తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు 'గాడిద గుడ్డు' మాదిరిగా కేటాయించింది

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట జూలై 23(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మరోసారి గుండు సున్నా దక్కింది16 స్థానాలు ఉన్న ఏపీ, బిహార్కు నిధులు దక్కాయి తెలంగాణలో మాత్రం ఏం జరిగిందో ప్రజలు గమనించాలిఏపీకి ఎక్కువ నిధులు ఇచ్చినందుకు మాకు బాధలేదు సోదర రాష్ట్రంగా ఏపీ బాగుండాలని కోరుకుంటున్నాంకానీ మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం బాధాకరం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంపేరు చెప్పారు కానీ.. తెలంగాణ డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు. తెలంగాణ కు 'గాడిద గుడ్డే' అన్న చందంగా కేటాయింపులు ఉన్నాయని వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోదీకి ఆదాని ,అంబానీ ల మీద ఉన్న ప్రేమ 'తెలంగాణ' పై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని బదులిచ్చారు.



## రౌడీ షీటర్లు తమ నేర ప్రవృత్తిని వదిలేయాలి

**వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్**

వెంకటాపూర్(రామప్ప) జూలై 23 మేజర్ న్యూస్ సూర్య : రౌడీ షీటర్లు తమ నేర ప్రవృత్తి వదిలేయాలని వెంకటాపూర్ ఎస్ ఐ జక్కుల సతీష్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో మండలం లోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్ ఐ సతీష్ మాట్లాడుతూ. మండలం లోని పాత నేరస్థులంతా మంచి ప్రవర్తన తో నడుచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరిగిన దానికి పూర్తి బాధ్యత పాత నేరస్థులదేనని పేర్కొన్నారు. మండలం లో ఎలాంటి చిన్న సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకి సమాచారం ఇవ్వాలని అన్నారు. అనంతరం ఎస్ ఐ సతీష్ ఒక్కొక్కరితో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం వారు ఎక్కడ ఉంటున్నారు, ఏం చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.



# రేషన్ కార్డ్, ఆసరా పింఛన్లు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ చేయాలి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

కురవి జూలై 23, మేజర్ న్యూస్ (సూర్య): గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డ్, ఆసరా పింఛన్లు నిరుపేదలకు ఇల్లు,మంజూరి చేయకుండా కాలయాపన చేసిందనిఅన్నారు.నూతన ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డు,ఇళ్లు మంజూరీ,ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ తో పార్టీ కార్యాలయము నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా నిర్వహించి కార్యాలయ సూపర్ డెంట్ కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 8 ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డులు అర్హులైన వారికి మంజూరు చేయకుండా ఉండడం వలన అనేక సంక్షేమ పథకాలు ఆయా కుటుంబాలకు అందకుండా పోతున్నాయని, పేదలకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకపోవడం వలన అనేక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని ధరణి సమస్యలతో రైతులు తీవ్రఇబ్బందులుపడుతున్నారని ధరణి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు పై




త్వరితగతిన ప్రభుత్వం దృష్టి సారించాలని,గత ప్రభుత్వంలా కాకుండా సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్,బుడమ వెంకన్న దూది కట్ల సారయ్య కొరియాల వీరన్న బూర్గుల కృష్ణ పద్మావతి జానకి కందుల మల్లమ్మ బాదావత్ రాధా తదితరులు పాల్గొన్నారు

# అక్కల్ చెడ గ్రామ కార్యదర్శిగా తిప్పని చేరాలు



చెన్నారావుపేట జులై 23 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామ కార్యదర్శిగా తిప్పని చేరాలు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఖానాపురం మండలం దబ్బీర్ పేట గ్రామపంచాయతీ గ్రేడ్- 3 కార్యదర్శిగా పనిచేసి బదిలీ పై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గడ్డం దయాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. ఇక్కడ గ్రేడ్- 3 పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సత్యనారాయణ బదిలీ పై రాయపర్తి మండలం సన్నూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా వెళ్లారు.

## బాదిత కుటుంబానికి పరామర్శ



కురవి జూలై 23, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు చెలగొల మల్లయ్య సతీమణి లక్ష్మీ విద్యుత్ ఘాతుకానికి గురై సోమవారం మృతిచెందింది . మంగళవారం సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ లు లక్ష్మి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు,మాజీ సర్పంచ్ లు మంగిలాల్, కిషన్,బి ఆర్ ఎస్ నాయకులు మాలోత్ రమేష్,బి ఆర్ ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల సందీప్,కున వెంకన్న,జక్కుల లింగన్న,చింగా నాయక్,మల్చుర్,ధారవత్ వెంకన్న,చందు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## సూర్యపేట తండ గ్రామ కార్యదర్శిగా బత్తిని స్వప్న



చెన్నారావుపేట జులై 23 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని సూర్యపేట తండ గ్రామ కార్యదర్శిగా బత్తిని స్వప్న మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె ఖానాపురం మండలం అయోధ్యనగర్ గ్రామపంచాయతీ గ్రేడ్- 4 కార్యదర్శిగా పనిచేసి బదిలీ పై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గడ్డం దయాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. ఇక్కడ గ్రేడ్- 4 పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన భరత్ కుమార్ బదిలీ పై ఖానాపురం మండలం చిలకమ్మ తండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా వెళ్లారు.



# ఎస్సీ కాలనీలో అంతర్గత సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ, జూలై 23, మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మున్సిపాలిటీ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 10,11 వార్డులలో ఉన్న టువంటి ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, దోమల బెడద సమస్యల గురించి మున్సిపల్ కమి షనర్‌కు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి మరమ్మతులు చేయించగలరని విన్న వించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్,భాషిపంగు సునీల్, ఎడెల్లి లక్ష్మయ్య,ఎడెల్లి శివ, ఎడెల్లి పరశురాములు, భాషి పంగు నరేష్,ఎడెల్లి సాయి,భాషిపంగు మోహన్, బండ వినయ్ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధురాలికి ఆపన్నహస్తం

### చేయుతగా నిలిచిన పోలీసులు



డోర్నకల్ జూలై 23: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలంలోని గోల్లచర్ల గ్రామానికి చెందిన సూరబోయిన. రాములమ్మ అనే 80 సంవత్సరాల వృద్ధురాలికి కుటుంబ సభ్యులు ఎవ్వరు లేరని తెలుసుకున్న డోర్నకల్ పోలీస్ బాస్ డోర్నకల్ సిఐ ఉపేందర్ రావు మానవత హృదయంతో సొంత కుటుంబ సభ్యుడిగా ఆ వృద్ధురాలికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు.ఆమె ఇంటికి విద్యుత్ సదుపాయం లేదని తెలిసి విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు.రెండు రోజుల్లో విద్యుత్ సదుపాయం కల్పిస్తామని విద్యుత్ సదుపాయం కోసం కావలసిన విద్యుత్ సామగ్రి కుడా పోలీస్ వారే సమకూర్చారు.ఇక నుంచి డోర్నకల్ పోలీస్ వారు నీ కుటుంబసభ్యులని నీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని సిఐ ఉపేందర్ రావు,ఎస్సై సంతోష్ హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీస్ వారిని అభినందించారు



# దళిత గిరిజన సమస్యలపై అసెంబ్లీలో రెండు రోజులు చర్చించాలి

**దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని కేటాయించాలి**

**దళిత, గిరిజనులకు అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి**

**మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగారావు**



చెన్నారావుపేట జూలై 23 (సూర్య మేజర్ న్యూస్): దళిత గిరిజనుల సమగ్ర అభివృద్ధి పై రెండు రోజులు అసెంబ్లీలో చర్చించి కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళిత గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని యుద్ధ ప్రాతిపదికన అందజేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత అభివృద్ధి శాఖకు వెంటనే మంత్రిని నియమించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల కేటాయింపు చట్టం 2017 దళితుల జనాభా 18 శాతం ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలను అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ఎస్సీ అభివృద్ధి శాఖకు, ఎస్సీ గురుకుల సొసైటీలకు తగినన్ని నిధులను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

### నాటుసారా కేంద్రాలపై దాడులు నిర్వహించి

# కేసులు నమోదు చేసిన పోలీసులు

### 25లీటర్ల నాటుసారా స్వాధీనం



వర్దన్నపేట జూలై 23 మేజర్ న్యూస్ సూర్య: వర్దన్నపేట మండలంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ మరియు ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ జైంట్ రైడ్స్ లో భాగంగా జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ నాగేందర్ రావు అదేశనుసారం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మండలంలోని డిసి తండా, నీలగిరి స్వామి తండ మరియు రాయపర్తి మండలం సుభాష్ తండాలలో నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించి ఐదు కేసులు నమోదుచేసి 25 లీటర్ల నాటు సారాయి స్వాధీన పరచుకుని 1300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసము చేశారు మరియు 50 కేజీ ల బెల్లం స్వాధీనపర్చుకొని నాటుసారా అమ్ముతూ పట్టుబడిన మహిళాను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుండి (5) లీటర్ల నాటు సారాయిని స్వాధీనం పరచుకోన్నారు అట్టి వ్యక్తి వివరాలు బాధవత్ లక్మి శంత్రు భార్య సుభాష్ తండా రాయపర్తి మండలానికి చెఃదింన వారుగా గుర్తించి దర్యాప్తు చేసి పోలీస్ కేసులు నమోదు చేశారు ఇట్టి దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ఫోర్స్మెంట్ శ్రీమతి బి శిరీషరెడ్డి మరియు సిబ్బంది టీ వెంకటేష్, కుమారస్వామి, పి రమేష్ బాబు , బాబు రాజయ్య సురేష్ వీరాస్వామి మానస, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆఫీస్ సబార్డినేట్ల బదిలీ

చెన్నారావుపేట జూలై 23 (సూర్య మేజర్ న్యూస్): గ్రామ పంచాయతీ కార్యదర్శులు పలువురు బదిలీ అయినట్లు చెన్నారావుపేట ఎంపీడీవో గడ్డం దయాకర్, మండల పంచా యతీ అధికారి అంబటి శ్రీధర్ రాజులు మంగళవారం తెలి పారు. ఉప్పరపల్లి గ్రామపంచాయతీ గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న షకీల్ అహ్మద్ గీసుగొండ మండలం మనుగొండ పంచాయతీ కార్యదర్శిగా, పాప య్యపేట గ్రేడ్- 2 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న అశోక్ నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శిగా, లింగాపురం గ్రేడ్- 2 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్వేత నర్సంపేట మండలం గురిజాల గ్రామా నికి, అక్కల్ చెడ గ్రేడ్- 3 పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న సత్యనారాయణ రాయపర్తి మండలం సన్నూరు పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయినట్లు తెలిపారు. అలాగే చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న సారంగం లింగగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆఫీస్ సబార్డినేట్ గా, ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న నీల చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయం ఆఫీస్ సబార్డినేట్ గా బదిలీ అయి నట్లు వివరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని వారు పేర్కొన్నారు.

# కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూలై 23 మేజర్ న్యూస్ సూర్య:కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రం, బాంబుల గడ్డ వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్, కలక్టర్ కార్యాలయం వెనుక ఉన్న తుమ్మల చెరువును మున్సిపల్ అధికారులతో కలిసి పరిశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కుక్కల వృద్ధి నియం





త్రణకు కు.ని ఆపరేషన్లు నిర్వహించేందుకు అనుభవజ్ఞులై వైద్యాధికారుఆ ద్వారా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కుక్కల వృద్ధిని నియంత్రణ చేసేందుకు వీధి కుక్కలను యానిమల్ బర్త్ కేర్ యూనిట్ కు తరలించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, సంరక్షణ తదుపరి వాటిని యదావిధిగా పట్టుకున్న స్థానాలలో విడిచి పెట్టాలని తెలిపారు. బాంబుల గడ్డ వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని తెలిపారు. అనంతరం కలక్టరేట్ కార్యాలయం వెనుక ఉన్న తుమ్మలను పరిశీలించారు. పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ చెరువును అందంగా తీర్చి



దిద్ది ప్రజలు వాకింగ్ చేసేందుకు వాకింగ్ ట్రాక్, పూలమొక్కలు, కూర్చోడానికి బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా తయారు చేయాలని పేర్కొన్నారు.వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వెనుక వైపు నీరు నిల్వ ఉండకుండా గ్రావెల్ తో నింపి, డ్రైనేజీలు నిర్మించి నీరు నిల్వలు లేకుండా చేయాలని మున్సిపల్ అధికారులను కలక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఏ.ఈ తదితరులు పాల్గొన్నారు.

---

## గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు

# పటిష్టమైన చర్యలు చేపట్టాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, జూలై 23, మేజర్ న్యూస్ : జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదఅధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డిసిపి రవీందర్ లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయించే అనుమానస్పద ప్రాంతాలలో పటిష్ట నిఘా ఉంచి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ కు సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్, ప్రభుత్వ, ప్రభుత్వేతర కళాశాలల నుండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా బృందాలను ఏర్పాటు చేసి డ్రగ్స్ ఇతర వ్యసనాలకు లోనుకాకుండా చూడాలన్నారు.జిల్లాలో ఎలాంటి గంజాయి సాగు లేదని, పక్క జిల్లా లైన కొత్త గూడెం, డల్పేట, దుమ్ముగూడ, చర్ల, వెంకటాపురం ల నుండి దిగుమతి అవుతుందని, ఇటీవల కాలంలో 800 కిలోల గంజాయి పట్టి కాల్చి వేయడం జరిగిందని డిసిపి రవీందర్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పై అంశాలను దృష్టిలో పెట్టుకొని అనుమానస్పద ప్రాంతాలనుండి రోడ్డు , రైలు మార్గాల ద్వారా దిగుమతి అయ్యే అవకాశాలు ఉన్నందున రైల్వే స్టేషన్, బస్టాండ్లలో నిఘా వేసి అప్రమత్తంగా ఉండాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. జిల్లాలో పంట సాగు చేసే రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమానం కలిగినట్లయితే అలాంటి రైతులకు కౌన్సిలింగ్



నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా దయాళ్ కి సూచించారు. జిల్లాలో అనుమానిత ప్రాంతాలైన ఉర్సు ,శివనగర్,రైల్వే, బస్టాండ్ , మరే ఇతర అనుమానస్పద ప్రాంతాలలో గంజాయి స్మగ్లింగ్ , గంజాయి వ్యసనానికి అలవాటు పడుతున్న యువతి యువకులు స్థితిగతులను పసిగట్టినట్టయితే టోల్ ఫ్రీ నంబర్ 8712661111 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. పిర్యాదు చేసినవారి సమాచారాన్ని గోప్యత ప్రమాణాలను పాటిస్తామని అన్నారు. జిల్లా ప్రజలు, అధికారులు ప్రతి ఒక్కరూ ఇట్టి విషయాన్ని గమనించి భావి భారత పౌరులను క్రమశిక్షణ మార్గంలో నడిపేందుకు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో ఏసీపీ నర్సంపేట కిరణ్ కుమార్ , ఎసిపి వర్ధన్నపేట నర్సయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి మురళీ, ఫారెస్ట్ రేంజ్ అధికారి సదానందం, డ్రగ్ కంట్రోల్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ నిరంజన్ గౌడ్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---



## కాంట్రాక్టర్ల కోసం అంబుజా రివార్డ్ కనెక్ట్ ఆప్ ప్రారంభం



వరంగల్ (జులై 23) సూర్య న్యూస్: వరంగల్‌లో మంగళవారం అదాని సిమెంట్ వారు అంబుజ అభీమాన్ కాంట్రాక్టర్ల కోసం రివార్డ్ కనెక్ట్ ఆప్ ను, స్టార్ కాంట్రాక్టర్ల సమక్షంలో ప్రారంభించారు. ఇందులో కాంట్రాక్టర్లు ఉన్నతమైన బహుమతులు గెలుచుకోవడానికీ ఆవకాశం ఉంది, ప్రతీ ఒక్క కాంట్రాక్టరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి, అంతే కాకుండా సాంకేతిక నిపుణులచే సాంకేతిక పర్యవేక్షణను కూడా పొందే అవకాశం రివార్డ్ కనెక్ట్ ఆప్ కాంట్రాక్టర్లకు అందజేస్తుంది, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి అంబుజ డీలర్స్ మరియు అంబుజ యజమాన్యం సౌత్ క్లస్టర్ హెడ్ హర్ ప్రీత్ జగ్గి, రివార్డ్ కనెక్ట్ ఇన్చార్జి గజేంద్ర, మరియు ఏపీ తెలంగాణ హెడ్ చెంబేటి ఏడుకొండలు, కృష్ణన్ఉన్ని, ఉత్తర తెలంగాణ ఏరియా ఆఫీసర్ నాగేశ్వర్ రావు మరియు టెక్నికల్ ఇంజనీర్ శివకుమార్ గూడెం, సేల్స్ ఆఫీసర్ విశాల్, అఖిం, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ సురేందర్, జీతురాం, సేల్స్ ఎగ్జిక్యూటివ్ అరవింద్ హాజరయ్యారు.



# బియ్యం దందాలో ఇరు వర్గాల మధ్య ఆధిపత్య పోరు



పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు

డంపు చేసిన బియ్యాన్ని పట్టించిన ఒక వర్గం

బియ్యం తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న మరొక వర్గం

డయల్ 100 కు ఫిర్యాదు రంగంలోకి దిగిన పోలీసులు

డీసీఎం వాహనం పోలీస్ స్టేషన్‌కు తరలింపు బియ్యం డంప్ సీస్





గణపురం జూలై 23 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలో బియ్యం అక్రమ రవాణా చేసే రెండు వర్గాల మధ్య యుద్ధం మొదలైంది. ఒకరి బియ్యాన్ని మరొక వర్గం పట్టిస్తుండడం మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. పూర్తి వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా మండలంలోని రెండు వర్గాలు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి కాళేశ్వరం మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరు తలెత్తింది దీంతో ఒకరి బియ్యాన్ని మరొకరు పోలీసులకు ఫిర్యాదు చేసి పట్టించారు. సోమవారం రాత్రి 10:30 గంటలకు గణపురం మండల కేంద్రం సమీపంలోని కొత్తపల్లి గ్రామంలో నిలువ చేసిన సుమారు 2 లక్షల పైగా విలువచేసే12 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులకు పట్టించారు. దీంతో బియ్యం డంప్ బాధితులు కక్షగట్టి మరో వర్గానికి చెందిన డీసీఎం వాహనం 4 లక్షల విలువ చేసే 17 టన్నుల బియ్యంతో వెలుతుర్లపల్లి క్రాస్ నుండి గణపురం మండల కేంద్రానికి చేరుకోగానే డంపు బాధితులు మంగళవారం తెల్లవారుజామున పోలీస్ స్టేషన్ సమీపంలోని పాల కేంద్రం వద్ద ద్విచక్ర వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టి డీసీఎం వాహనాన్ని నిలిపివేశారు. దీంతో డీసీఎం వాహనం డ్రైవర్ పరారయ్యాడు. వెంటనే డంపు బాధితులు డయల్ 100 కు ఫోన్ చేయడంతో పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని డిసిఎం వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ తతంగం మొత్తం సుమారు గంటకు పైగా సినిమా పక్కిలో ప్రధాన రహదారిపై జరిగింది. ఇరు వర్గాల మధ్య ఆధిపత్య పోరు ప్రస్తుతం పోలీస్ స్టేషన్ కు చేరింది. రెండు చోట్ల పట్టుకున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు

# ప్రజా సమస్యలను వెంటనే తీర్చాలి

### సిపిఐ మండల కార్యదర్శి బైస స్వామి



నెల్లికుదురు జూలై 23 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వం ఏర్పాటు కాకముందు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వంహామీలనువెంటనే అమలు చేయాలని భారతీయ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బైసస్వామి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోభారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఏర్పాటు చేసినసమావేశంలో మండల కార్యదర్శి స్వామి మాట్లాడుతూవివిధ గ్రామాలలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు 8మాసాలుగడిచిన వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని,రైతులకు రైతు భరోసారాలేదని,రేషన్ కార్డులు,పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు, 18 సంవత్సరాలు పైబడినమహిళలకు2500 ఎన్నికలలో ప్రకటించిన విధంగాఇవ్వడం లేదనిఅన్నారు.రైతులసమస్యలు పరిష్కరించి ధరణిలోపలు రకాల సమస్యలు రైతులు ఎదుర్కొంటున్నారనివెంటనే వాటిని పరిష్కరించాలని అన్నారు.గ్రామాల్లోసీజనల్ వ్యాధులురాకుండా దోమల మందు పిచికారి చేయించాలని,గ్రామాలలో వైద్యం అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి తూటి వెంకట్రెడ్డి,చిర్ర సత్యనారాయణ,శ్రీరాం వెంకటేశ్వర్లు,చిర్ర వెంకన్న,వై వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టా పాస్ బుక్ దారులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

### ఏఈఓ పవన్ కళ్యాణ్




పరకాల రూరల్ జూలై 23 మేజర్ న్యూస్: నూతన పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలని నడికుడ మండలం రాయపర్తి. నర్సక్కపల్లి.పులిగిల్ల .గ్రామాల రైతు విస్తరణ అధికారి పవన్ కళ్యాణ్ పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని . గతంలో రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల పేర్లు ఎమైనా తప్పులు ఉంటే సరిచేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 30 వ తేదీ వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే కొత్త పాస్ బుక్ లు పొందిన రైతులు 1.పాస్ బుక్ 2.ఆధార్ కార్డు, 3.నామినీ ఆధార్ కార్డు, 4.దరఖాస్తు ఫారం తీసుకుని రాయపర్తి రైతు వేదికలో ఇవ్వాలని తెలిపారు. రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5 వరకు చివరి తేదీ ఉందని తెలిపారు.

# నడికూడలో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పరకాల రూరల్ జూలై 23 మేజర్ న్యూస్: నడికూడ మండల కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నడికూడ మండల అధ్యక్షులు తాళ్ళ పున్నం చందర్ ఆధ్వర్యంలో బిఎంఎస్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భవన కన్స్ట్రక్షన్ మజ్దూర్ తెలంగాణ స్టేట్ సంఘటన కార్యదర్శి అడగాని జనార్ధన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎంఎస్ 1955లో ప్రారంభించి నేటి వరకు 70 సంవత్సరాలు అడుగుపెడుతున్న సందర్భంగా భారత దేశంలో జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని, కార్మిక క్షేయమే బిఎంఎస్ లక్ష్యంగా పనిచేస్తుంది దేశంలో అన్ని కార్మికుల సంఘాల కంటే అత్యధిక సభ్యత్వం కలిగిన ప్రథమ స్థానంలో బిఎంఎస్ నిలిచినది కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఈఎస్ఐ పిఎఫ్ ఆటో కార్మికులకు హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు సమాన పనికి సమాన వేతనం 25000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా కార్మికులకు భద్రత ఇన్సూరెన్స్ 10 లక్షల వరకు ప్రభుత్వమే చేయించాలని కోరుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి కార్మికుల ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం గత ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు చేసినందుకు ప్రభుత్వమే కోల్పోయింది నూతనంగా వచ్చిన ప్రభుత్వం అయినా కార్మికులను గుర్తించి కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వంలోనే కార్మికులకు న్యాయం జరగాలని లేని ఎడల గత ప్రభుత్వాలు జరిగిన పరిమాణాలలే ఈ ప్రభుత్వము ఎదుర్కోవాల్సి వస్తుందని భారతీయ మజ్దూర్ సంఘ హెచ్చరిస్తుందని కార్మికుల కోసం కార్మిక హక్కుల కోసం కార్మికులకు వెంటనే పోరాటం చేయడం బిఎంఎస్ ధ్యేయం కార్మిక సంఘాలను గుర్తింపు లేకుండా చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వాక్యాలు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్,సతీష్, మలహల్ రావు, రాములు,బిఎంఎస్ ఉపాధ్యక్షుడు దుప్పటి రాజు, కోశాధికారి అనురాజు.తాళ్ళ శంకర్,తాళ్ళ నవీన్,కుక్కల రాజు,మర్రి చేరాలు,బిక్షపతి, రంజిత్,రమేష్,శ్రీకాంత్ పాల్గొన్నారు



## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నర్సంపేట జులై 23 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు మెనూ ప్రకారం అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, డయాలసిస్, జనరల్ వార్డులలో తిరుగుతూ పరిస్థితులను, పరిశీలించి, గైనిక్ వార్డులో జరిగిన ప్రసావాల వివరాలను తెలుసుకొని సాధారణ ప్రసావాలు జరిగేలా కృషి చేయాలని డాక్టర్లను కోరారు. డయాలసిస్ విభాగంలో ప్రతిరోజు రోగులకు చేస్తున్న సేవల రికార్డులను పరిశీలించి, రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు సూచించారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రిలో డయాలసిస్ విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ,ఆసుపత్రి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపాల్ ను ఆదేశించారు.అనంతరంఫార్మసీని సందర్శించి మందుల స్టాక్ వివరాల రికార్డ్స్, ఈ ఔషధి మందుల పంపిణీ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ గోపాల్ , కళాశాల ప్రిన్సిపల్ కిషన్ నాయక్, విభాగాల డాక్టర్లు పాల్గొన్నారు.

## నిధులు విడుదలైన సిసి రోడ్డు నిర్మాణం చేపట్టరా

### సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోండి

### పరకాల మున్సిపల్ 21 వార్డు కౌన్సిలర్ ఆర్పి జయంత్ లాల్

### పరకాల మున్సిపల్ కమిషనర్ కు మెమోరాండం



పరకాల, జూలై 23, మేజర్ న్యూస్ : పరకాల మున్సిపల్ 21 వార్డులో సిసి రోడ్డు నిర్మాణం కోసం టియుఎఫ్ఐడిసి ఫేస్ 2 కింద 25 కోట్ల నిధులు విడుదలై రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభంచ కపోవడంపై పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పి జయంత్ లాల్ గరం గరం అయ్యారు. మంగళవారం పరకాల మున్సిపల్ కమిషనర్ కు మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా ఆర్ పి జయంత్ లాల్ మాట్లాడుతూ టియుఎఫ్ఐడిసి ఫెస్ 2లో 21వ వార్డు కి సిసి రోడ్డు నిర్మాణానికి 25 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. సూర రవి ఇంటి నుండి బంధం వరకు వయా నటరాజ్ టాకీస్ ముందు నుండి సిసి రోడ్డు పనులు చేపట్టవలసి ఉందని చెప్పారు. గత సంవత్సరమే సిసి రోడ్డు పనులు ప్రారంభించవలసి ఉందని కాని నేటి వరకు రోడ్డు పనులు ప్రారంభించ లేదని తెలిపారు . నూతనంగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో గుంతలమయమైన రోడ్డు వల్ల స్థానికులు , వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# నిర్దేశించిన మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి , జూలై 23, మేజర్ న్యూస్: నిర్దేశించిన మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న బాల సదనాన్ని ₹జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాల సదనంలోని అన్ని గదులను పరిశీలించి, పిల్లలకు అందిస్తున్న ఆహారం వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలను పర్యవేక్షించి, విధులను





సక్రమంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నైట్ వాచ్ మెన్ తప్పనిసరిగా సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు బాలసదనంలో ఉండాలన్నారు. నిర్దేశించిన మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించాలని సదనం సూపరింటెండెంట్ ను ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ నెంబరు, చైల్ హెల్ప్ లైన్ నెంబర్, ఇతర ఎమర్జెన్సీ నెంబర్లు అన్నీ కూడాను డిస్ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, బాల సదనం బిల్డింగ్ పెండింగ్ మరమ్మతులన్నీ పూర్తి చేయించాలని ఆదేశించారు. తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, ఎఫ్ఆర్వో రాజు, బాల సదనం సూపరింటెండెంట్ వేరోనిక, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి ,జూలై 23, మేజర్ న్యూస్: ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను వైద్యులు సిబ్బంది అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ఆటోమెటిక్



గా జనరేటర్ లు పనిచేసేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.





# గుడుంబా తయారీ, అమ్మకం

# రవాణా చేస్తే కఠిన చర్యలు

### గుడుంబా తయారి, అమ్మకం దారుల చేత ఇకపై చేయమని ప్రమాణం చేయించిన అధికారులు

### పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ

పరకాల, జూలై 23 , మేజర్ న్యూస్: గుడుంబా తయారీ, అమ్మకం, రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు. మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల ఆర్డిఓ డాక్టర్ కే. నారాయణ





ఆధ్వర్యంలో పరకాల ఏసిపి కిషోర్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నర్సింహస్వామి, ఎంపిడిఓ అంజనే యులు, విద్యుత్ ఏఈ సత్యనారాయణ ఎక్సైజ్ సిఐ తాతాజీ తో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గుడుంబా తయా రీ ,రవాణా, అమ్మకం దారులతో ఇకపై చేయమని ప్రమా ణం చేయిం చడమే కాకుండా ప్రభుత్వం నుండి లభించే సంక్షేమ పథకాలు నిలుప దల చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని వారి నుండి ఒప్పంద పత్రాలను తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సై రమేష్, ఎక్సైజ్ ఎస్సైలు జ్యోతి, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

# అమ్ముకున్న పాపను కేర్ సెంటర్‌కు అప్పగింత

స్టేషన్ ఘనపూర్, జులై23,మేజర్ న్యూస్(సూర్య):తల్లిదండ్రులు తమకు పుట్టిన పాపను అమ్ముకున్న విషయం తెలుసుకున్న పోలీసులు పాపను తమ ఆధీనంలోకి తీసుకుని కేర్ సెంటర్ కు అప్పగించిన సంఘటన స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో జరిగింది. సిఐ ముస్కరాజు తెలిపి న వివరాల ప్రకారం డివిజన్ కేం ద్రానికి చెందిన బెల్లం గట్టవ్వ రమేష్ లు తమకు పుట్టిన పాపను తేదీ 18.07.2024 రోజున ఇను గుర్తికి చెందిన మార్కా సిద్ధార్థ రా ధికలకు దంపతులకు 1,80,000/- రూపాయలకు మధ్య వర్తులైన రాంపూర్ కు చెందిన తోకల రజిత, రజాకార్ యాదవ్ ద్వారా విక్రయించిన్నారు.ఈ విషయం తెలుసుకున్న సీడీపీవో డి.ఫ్లోరెన్స్ స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ మేరకు కేసు నమోదు చేసి ఆ పాపను తమ ఆధీనంలోకి తీసుకుని ఐసిడిఎస్ కేర్ సెంటర్ కు పంపించడం జరిగిందని సీఐ తెలిపారు.



# జిల్లా మరియు మండల సమగ్ర అభివృద్ధిపై నిరంతర పోరాటం



తొర్రూర్ జులై 23 మేజర్ న్యూస్ (సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ సెంటర్లో జిల్లా సమితి పిలుపుమేరకు ఈరోజు జిల్లా సమగ్ర అభివృద్ధికై మరియు మండల సమగ్ర అభివృద్ధికై పట్టణ కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ాసిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న సమస్యలు రైతాంగ కార్మికుల సమస్యలు కొత్త రేషన్ కార్డ్స్, ఒంటరి మహిళ వృద్ధాప్యం పెన్షన్స్, ఆకాంక్షలు లేకుండా రుణమాఫీ,పోడు భూములు,ఇందిరమ్మ ఇండ్లు తొర్రూరు పట్టణ కేంద్రంలోని నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూములు పేదలకు ఇవ్వాలని అంతర్గత రోడ్లు,డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డంపింగ్ యాడును ఏర్పాటు చేయాలని గ్రీన్ ల్యాండ్ లా పరిరక్షణకై మరియు మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులకు విధులు విడుదల చేసి పట్టణ అభివృద్ధికి తోడ్పడలని వారు కోరారు అలాగే ఈనెల 31న జిల్లా సమగ్ర అభివృద్ధికై చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిపేరబోయిన కిరణ్ కుమార్, వ్యవసాయ కార్మిక జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, సిపి పట్టణ నాయకులు ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి యాకయ్య, బిక్షపతి, వెంకన్నతదితరులు పాల్గొన్నారు

# పుట్ట మధు వ్యాఖ్యలు హాస్యాస్పదం

## మొగిలి రాజ్ కుమార్



కాటారం, జులై 23, మేజర్ సూర్య న్యూస్,, మంథని నియోజకవర్గం లో ఒక్క ఎకరానికి నీరు అందించని మేడిగడ్డ ప్రాజెక్టు గురించి పుట్ట మధు వాక్యాలు హాస్యాస్పదంగా ఉన్నాయని కాటారం ప్రచార కమిటీ కో కన్వీనర్ మొగిలి రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యారేజ్ బ్యాక్ వాటర్ తో ఈ ప్రాంతా రైతులు ప్రతి సంవత్సరం నష్టపోతున్న ఏనాడు పట్టించుకోని పుట్ట మధు మేడిగడ్డ ప్రాజెక్టు గురించి పుట్ట మధు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ ద్వారా బినామీ పేర్లతో డబ్బులు దండుకున్నారని విమర్శించారు.అసలైన భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందక అధికారుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వలన మీ కుటుంబం, కెసిఆర్ కుటుంబం లబ్ధి పొందిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ పార్టీ అప్పుల ఊబిలోకి నెట్టివేశారని అన్నారు.గత కొన్ని నెలల క్రితం వర్షాలు తగ్గాక మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను సందర్శిస్తానని మాట ఇచ్చిన కేటీఆర్ మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా మొగిలి రాజకుమార్ గుర్తు చేశారు.

# జన్మదినంను సేవా కార్యక్రమాలతో జరుపుకున్న వళ్లపు మధు

### సేవకార్య క్రమంలో పాల్గొన్న

### వాసవి క్లబ్ గవర్నర్ గంప సాంబ మూర్తి

### రీజియన్ చైర్మన్ పొద్దుటూరు గౌరీ శంకర్



### వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జల అనిల్ కుమార్

తొర్రూరు జులై23 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పట్టణం కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త. వళ్లపు మధు తన పుట్టినరోజు సంధర్భంగా యాభై వేల రూపాయల విలువ చేసే పది సిమెంట్ బెంచి లు తొర్రూరు అయ్యప్ప స్వామి గుడి లో మరియు తొర్రూరు మండలం పోలేపల్లి గ్రామం లో ఏర్పాటు చేసినారు.పాటశాల కు రెండు బ్లాక్ బోర్డు లు అందించినాడు .అయ్యప్పస్వామి గుడి లో మొక్కలు నాటినారు. అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం లో పుట్టిన రోజు వేడుకలు వాసవి క్లబ్ సభ్యుల నడుమ గణం గా నిర్వయించినారు.కార్యక్రమాల లోవాసవి క్లబ్ గవర్నర్ గంప.సాంబమూర్తి రీజియన్ చైర్మన్ గౌరీశంకర్ వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జల అనిల్ కుమార్ సామా రాంమూర్తి చిదిరాల రవి చీదర మహేష్ రెగూరి శ్రీనివాస్ తాటికొండ సతీష్ గోపారపు నిరంజన్ కర్లపాటి రాజు వాసవి యూత్ క్లబ్ సభ్యులు దాస సాయి తేజ నిఖిల్ అఖిల్ వాసవి మహిలా సంఘం అధ్యక్ష రాలు ధారం గాయత్రి మధు జ్యోతి పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర వాసవి క్లబ్ గవర్నర్ గంప సాంబమూర్తి రీజియన్ చైర్మన్ గౌరీశంకర్ మాట్లాడు తూ వాసవి క్లబ్ ఆధ్వర్యం లో వాసవి క్లబ్ సభ్యులు తమ పుట్టిన రోజు వేడుక కు ఇలాంటి సేవా కార్య క్రమాలు ప్రజ



ల కు సేవ అందించే విధం గా కార్య క్రమాల ను చేపట్టాలని తొర్రూరు వాసవి క్లబ్ కమిటి నీ అభినందించారు.

# మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగులకు కొంత ఊరట నిచ్చిన కేంద్ర బడ్జెట్

### కొత్త పన్ను విధానంలో టాక్స్ స్లాబ్ ని మార్పులు చేయడం వల్ల ప్రయోజనం

### సినియర్ చార్టర్డ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవ రెడ్డి



హనుమకొండ, పరకాల, జూలై 23, మేజర్ న్యూస్: ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు కొంత ఊరటని చ్చిందని సినియర్ చార్టర్డ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఉద్యోగుల కు ప్రామాణిక తగ్గింపు పెంచడం ద్వారా నాలుగు కోట్ల ఉద్యోగులకి మేలు జరుగుతుందన్నారు. కొత్త పన్ను విధానంలో టాక్స్ స్లాబ్ ని మార్పులు చేయడం ద్వారా ఉద్యోగులకు, చిన్న మధ్య తరగతి వ్యాపారస్తులకు 17,500 పన్ను ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఆదాయ పన్నుకు సంబంధించిన నోటీసులు గతంలో 10 సంవత్సరాల వారికి ఇచ్చే వారని ఇప్పుడు ఆ వ్యవధిని 5 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా ఆదాయ పన్ను శాఖ నుంచి వేధింపులు తగ్గుతాయని చెప్పారు. విద్య కి సంబంధించి బ్యాంకు అప్పుల మీద వరకు వడ్డీ తో ఇవ్వడం ద్వారా పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ముద్ర రుణాల పై సంబంధించిన పరిమితిని 10 లక్షల నుంచి 20 లక్షల వరకు పెంచడం వల్ల చిన్న, మధ్య తరగతి వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తుల రిజిస్ట్రేషన్ కి సంబంధించి స్టాంప్ డ్యూటి తగ్గింపు ద్వారా మహిళలకు గుర్తింపు ఇచ్చే విధంగా ఉందన్నారు. ఆస్తి అమ్మకంపై అందుబాటులో ఉన్న ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తీసి వేస్తున్నట్లు బడ్జెట్ 2024 ప్రకటించినట్లు తెలిపారు. దీని వల్ల వారి ఆస్తిని విక్రయించే చాలా మంది వ్యక్తులు ఇప్పుడు వారి కొనుగోలు ధరను పెంచలేరని వారి మూల ధన లాభాలను తగ్గించుకోలేరని తెలిపారు. ప్రకటనకు ముందు అస్తి విక్రయం ద్వారా ఉత్పన్నమయ్యే దీర్ఘకాలిక మూల ధన లాభాలపై ఇండెక్సేషన్ ప్రయోజనంలో 20 శాతం పన్ను విధించబడిందని ఇప్పుడు బడ్జెట్ పత్రాల ప్రకారం ఇండెక్సేషన్ ప్రయోజనం లేకుండా కొత్త ఎల్టిసిజి పన్ను రేట్ 12.5 శాతం ఆస్తి అమ్మకంపై మూల ధన లాభాలకు వర్తిస్తుందని తెలిపారు. బంగారం ,బంగారు అభరణాల అమ్మ కాలపై దీర్ఘకాలిక మూల ధన లాభాలను లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణానికి సూచిక అనుమతించబడింది. నోటిఫైడ్ కాస్ట్ ఇండెక్స్ ప్రకారం సముపార్జన ఖర్చును పెంచడం ద్వారా పన్ను విధించదగిన మూల ధన లాభాలను తగ్గించడానికి ఇండెక్సేషన్ విక్రేతను అనుమతిం చిందని సినియర్ చార్టర్డ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవ రెడ్డి అన్నారు.

## పరకాల చలి వాగు బ్రిడ్జి మరమ్మత్తు పనులను పరిశీలించిన డిసిపి



పరకాల, జూలై 23, మేజర్ న్యూస్: పరకాల చలివాగు బ్రిడ్జి మరమ్మతు పనులను మంగళవారం ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పరకాల నేషనల్ హైవే 353 సి పై ఉన్న బ్రిడ్జి ఒక పిల్లర్ వద్ద కోతకు గురి కావడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వెంటనే అధికారులు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. పనులను పరకాల ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పరకాలకు వచ్చి పనులను పరిశీలించారు. ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలిగించవద్దని అధికారులకు సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అందరూ తగు జాగ్రత్తలు పాటించాలని, పొంగి పొర్లుతున్న వాగులను వంకలను దాట రాదని సూచించారు. కార్యక్రమంలో పరకాల సిఐ క్రాంతి కుమార్ , ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించండి



### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్

పరకాల, జులై 23, మేజర్ న్యూస్; పరకాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హను మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ డిమాండ్ చేశారు. మం గళవారం పరకాల పట్టణంలో ఉన్న ఎంపీపీస్ మల్లారెడ్డి పల్లె ప్రభు త్వ స్కూల్ రేకుల బడితో ఉంది పైకప్పులు హోల్స్ పడి స్కూల్లో వాటర్ నిలిచిపోవడం వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే నూతన బిల్డింగ్ నిర్మాణ పనులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలో ఉన్న బాయ్స్ హై స్కూల్ ఆవరణం లో నీరు నిలిచిపోవడం వల్ల విద్యార్థులు కనీసం స్కూల్ లోపలికి వెళ్లే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి సమస్యలు పరిష్క రించాలన్నారు.

లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ,పట్టణ కార్యదర్శి కోయిల సాయి తేజ, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి పట్టాలు నెంబర్లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో

# తహసీల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా

### కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్




మహబూబాబాద్ రూరల్, జూలై 23, మేజర్ న్యూస్(సూర్య): సిపిఐ జిల్లా సమితి పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిం చడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు ఇంటి పట్టాలు ఇంటి నెంబర్లు రేషన్ కార్డులు పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కిరాయికి ఉంటున్న నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు పంచాలన్నారు, ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారందరికీ మంజూరు చేయాలన్నారు, మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృ ద్ధికి ఇండోర్ స్టేడియం క్రీడా మైదానం కళాక్షేత్రం సిసి రోడ్లకు సిసి డ్రైనేజీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్లు కేటాయించాలని కోరారు. పోడు చేసుకుంటున్న పూడు రైతులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొంతమందికే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుందని వెంటనే పోటు చేసుకుంటున్న గిరిజన రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో బాహ్యావలయ రింగ్ రోడ్డు నిర్మించాలన్నారు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనాటి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కబ్జా చేసిన ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని అన్నారు, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు.. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ ఎండి ఫాతిమా , మాలోతు రవీందర్ ఎండి మహమూద్ జలగం ప్రవీణ్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి, మంద శంకర్, భీమరాజు వెంకన్న హర్షవర్ధన్ నాంచారి దాసు కోనసత్యం వికాస్ పాల్గొన్నారు.

